




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


## కర్నూలు | నంద్యాల

బుధవారం | 05 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


### సూర్య భగవానుని తేజస్సు..

# సకల ప్రాణికోట్లకు ఓజస్సు

- శ్రీభావనారుషి స్వామి,భద్రావతిదేవిల కళ్యాణోత్సవం
- వైభవోపేతంగా రథసప్తమి వేడుకలు


సూర్యభగవానుని ఎదుట శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి పూజలు చేస్తున్న అర్చకులు


అరుణహోమాలు చేస్తున్న దృశ్యం


కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సూర్య భగవానుని తేజస్సు...సకల ప్రాణికోట్లకు ఓజస్సుగా వెలుగులను నింపుతూ జీవరాశులకు ప్రాణాన్ని అందిస్తూ జీవరాశి మనుగడకు కొత్త వెలుగులు అందిస్తున్న ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడి జన్మదినమే రథసప్తమిగా పేర్కొంటారు. మంగళవారం రథసప్తమి పురస్కరించుకుని పట్టణం లోని ఆలయాల్లో మిగతా 2లో

### ప్రత్యక్ష దైవం

# సూర్య భగవానుడు..

- నగర వ్యాప్తంగా రథసప్తమిని పురస్కరించుకొని సామూహిక సూర్య నమస్కారాలు
- ఇండస్ పాఠశాలలో 3 వేల మంది విద్యార్థులతో ప్రదర్శన

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** రథసప్తమిని పురస్కరించుకుని కర్నూలు నగరంలోని పలు ఆధ్యాత్మిక కేంద్రాలు,విద్యాలయాలు, యోగా కేంద్రాలలో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. నగరంలోని గుత్తి పెట్రోల్ బంకు వద్దనున్న సూర్యనారాయణ స్వామి ఆలయంలో,ఇండస్ పాఠశాలలో, క్రిడో పాఠశాలల్లో టిటిడి ఆద్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమాలు నిర్వహించారు.

**ఇండస్ పాఠశాలలో :** రథసప్తమి పురస్కరించుకుని గుత్తి పెట్రోల్‌బంకు సమీపంలో ఉన్న ఇండస్ పాఠశాలలో విద్యార్థులు సామూహికంగా సూర్య నమస్కారాల మిగతా 2లో


మాట్లాడుతున్న కమలానంద భారతి స్వామీజీ


3వేల మందితో సామూహిక సూర్య నమస్కారాల ప్రదర్శన దృశ్యం

### హైకోర్టు బెంచ్ జడ్జీల కమిటీకి

# వనరుల వివరాలు

అమరావతికి వెళ్లి కలిసిన బెంచ్ సాధన సమితి,బార్ అసోసియేషన్ నేతలు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్ :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన వనరుల వివరాలను న్యాయమూర్తుల కమిటీకి తెలియజేసినట్లు హైకోర్టు బెంచ్ సాధన సమితి కన్వీనర్ కె.కపిలేశ్వరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం అమరావతిలోని హైకోర్టులో పలువురు న్యాయమూర్తులను తాము కలిసినట్లు వారు తెలిపారు. హైకోర్టు జడ్జి, బెంచ్ ఏర్పాటు కమిటి సభ్యుడు బి.కృష్ణ మోహన్‌ను కలిసి వివరాలు అందించామని వారు చెప్పారు. ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో కూడా నివేదిక ఇచ్చామని వారు తెలిపారు. ఈ నెల 6వ తేదీన హైకోర్టులో బెంచ్ కమిటీ జడ్జీల సమావేశం ఉన్నట్లు తెలిసిందని వారు చెప్పారు. జస్టిస్ ఎన్.జయసూర్యను కలిసినట్లు వారు తెలిపారు.

### అల్బెండజోల్ మాత్రలు

# తప్పనిసరిగా వేసుకోవాలి

- 1-19 సం,,ల విద్యార్థులందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోనేలా చూడాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

2లో

# దాబాల్లో కిక్కు..

# బారులకు చిక్కు..

- మాంసపు హోటళ్లలో మద్యం అమ్మకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఆమ్యామ్యాలకు అలవాటు పడ్డారన్న విమర్శలు

**ఎమ్మిగనూరు,మేజర్ న్యూస్ ప్రతినిధి :** లక్షలకు లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ ఖజానా నింపి బార్లు తెచ్చుకున్న యాజమాన్యాలు బొక్కబోర్లా పడుతున్నాయి. వారు వ్యాపారాలు లేక అల్లాడిపోతుంటే మాంసాహార భోజనం అందిస్తున్న దాబాల్లో మాత్రం మందు వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. దీంతో బార్లు వెలవెలబోతున్నాయి.. దాబాలు అయితే మందుబాబులు నిండిపోయి గలగలలాడుతున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో ఇలాంటి వ్యాపారాల వల్ల అధికారులు ఏం చేస్తున్నారన్న విమర్శలు తావిస్తున్నాయి. ఆమ్యామాలకు అలవాటుపడ్డారన్న ఆరోపణలు లేకపోలేదు. ఎమ్మిగనూరు పట్టణంలో అనుమతులు పొందిన మూడు బార్లు ఉండగా వాటిని దక్కించుకున్న యాజమాన్యాలకు మాత్రం నష్టాలు చవిచూస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు ఏటా లక్షల రూపాయలు చెల్లించి రెంటల్ పొందితే వారికి వచ్చే ఆదాయం మాత్రం గుండు సున్నా అయ్యింది. ఎందుకంటే అధికారులే అండగా కొనసాగుతున్న దాబాల మిగతా 2లో

### హత్య కేసులో ముద్దాయికి

# యావజ్జీవ శిక్ష

- యావజ్జీవ కారాగార జైలు శిక్ష, జరిమాన


2లో

ముద్దాయిని జైలుకు తరలిస్తున్న పోలీసులు

సూర్య



# ఆరోగ్య విభాగంలో ఫెవికాల్ వీరుడు..!

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థలోని ఆరోగ్య విభాగంలో ఒక జూనియర్ అసిస్టెంట్ ఫెవికాల్ వీరుడుగా తిష్ట వేసుకొని కూర్చున్నాడు. గత దశాబ్ద కాలం నుండి ఆ విభాగంలో ఉన్న ఆ ఉద్యోగి అందరికి తలలో నాలుకలాగా ఉంటూ అపార అనుభవం గడించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానమే పెట్టుబడిగా పెట్టి చేతివాటం ప్రదర్శిస్తూ బాగానే జేబులు నింపుకుంటున్నాడని ఆ సెక్షన్ ఉద్యోగులే చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా పారిశుద్ధ్య తనిఖీ దారులకు చేదోడు,వాదోడుగా ఉంటూ వారిని రెండు వర్గాలుగా విడిపోయేటట్లు చేసి వారికి తెలియకుండానే క్షేత్రస్థాయిలో ప్రతిపనికి ఒక రేటు అని నిర్ణయించి అందిన కాడికి దోచుకుంటున్నాడన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. అంతేకాక దశాబ్దకాలం నుండి ఒకే స్థానంలో పనిచేస్తుండడంతో అక్కడున్న అధికారులు సత్సంబంధాలు,ఉద్యోగులతో సాన్నిహిత్యం నడుపుతూ ఆ పరిచయంతోనే ఆ విభాగంలో ఆయనే పెత్తనం చలాయిస్తుండడం పలు విమర్శలకు తావిస్తుంది. అధికారులకు సంబంధిత ఉద్యోగులకు తెలియకుండ పరోక్షంగా అక్రమార్జన చేస్తుండడంతో ఆరోగ్య విభాగం పలు ఆరోపణలకు వేదికగా మారింది.

అలాగే కొంతమంది పారిశుద్ధ్య తనిఖీదారులకు అన్నీతానై అక్రమాలను ప్రోత్సహిస్తూ ట్రేడ్ లైసెన్స్ రూపంలో నగర పాలక సంస్థకు భారీగానే నష్టాన్ని చేకూర్చడమే కాకుండ పారిశుద్ధ్య కార్మికులను మోసం చేస్తున్నాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే ఆ పారిశుద్ధ్య తనిఖీదారులతో కలిసి వారి డివిజన్లలో పనిచేస్తున్న రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులలో ప్రతినెల ఎవరో ఒకరికి పదిరోజుల పాటు పనికి రాలేదని (ఆబ్సెంట్) వేయడంతో వర్కర్ తెలుసుకొని ఇదేమిటని అడగడం జరిగింది. దీంతో వారికి ఎలా జరిగిందో తెలియదు మళ్లీ జరుగకుండ చూసుకుంటామని ఆ వర్కర్‌కు చెప్పి ఆయన పదిరోజుల జీతం డబ్బులను పారిశుద్ధ్య తనిఖీదారులు,జూనియర్ అసిస్టెంట్‌లు ఇద్దరు కలిసి తీసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండ ఏ ఎండకు ఆ గొడుగు మార్చే కార్మిక నాయకుల పాలిట కల్పవృక్షంగా మారి పారిశుద్ధ్య కార్మికుల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఉద్యోగులను రూల్స్ ప్రకారం మరొక విభాగానికి బదిలీ చేసి అక్రమాలు జరుగకుండ చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

# దాబాల్లో కిక్కు..బారులకు చిక్కు..

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారం మూడు పువ్వులు..ఆరుకాయలుగా.. ముందుకు సాగుతోంది. మద్యం దుకాణాల నుండి గొలుసు దుకాణాల మాదిరిగా దాబా యాజమాన్యాలు మద్యం అమ్మకాలు చేపడుతూ అక్కడే మద్యం ప్రియులను ఆకర్షించే వంటకాలతో వ్యాపారాలు చేపడుతున్నారు. ప్రధాన కూడలి శివ సర్కిల్ నుండి అన్నమయ్య సర్కిల్ వరకు దాబాల్లో నిత్యం జరుగుతున్న తంతే ఇది. ఇదంతా ఇటు ఎక్సైజ్ అధికారులకు కానీ అటు పోలీస్ అధికారులకు కానీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**కొత్త మద్యం పాలసీతో మరిన్ని ఇక్కట్లు :** ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీ వల్ల బార్ల యజమానులకు మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాబాలకు సమీపంలో ఉన్న మద్యం దుకాణాల్లో మద్యం తీసుకొచ్చి మందుబాబులు దాబాల్లో తిష్ట వేసుకొని మద్యం సేవిస్తూ మాంసాహారం భుజించడం జరుగుతుంది. వీటన్నింటికి అనుమతులు ఎవరిచ్చారన్న విమర్శలు లేకపోలేదు.

**అసాంఘిక శక్తులకు అడ్డాగా దాబాలు :** దాబాల్లో ఇంత మద్యం వ్యాపారాలతో పాటు అక్కడే మద్యం సేవించి మహిళలపై అసభ్య ప్రవర్తనలు చేసిన దాఖలాలు కోకొల్లలు ఉన్నాయి. ప్రధాన దారులలో వెలసిన దాబాల వల్ల ప్రమాదాలు సంభవించిన సంఘటనలు లేకపోలేదు. ఇలా అసాంఘిక శక్తులు పెరిగిపోవడానికి ఎమ్మిగనూరులో వెలసిన దాబాలు నిలయాలుగా మారాయి. దాబాల వల్ల ఆహారం లభిస్తే పర్వాలేదు కానీ అక్కడ మందు సేవించి అసభ్య ప్రవర్తనలు చేసే వారి పట్ల చర్యలు తీసుకోకపోతే ప్రజలు ప్రధాన కూడళ్లలో ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి.

**మరో ఐదు నెలల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి :** మరో నాలుగైదు నెలల్లో బార్లకు ఉన్న అనుమతులు రద్దు అవుతాయి అనంతరం కొత్త అనుమతుల కోసం వ్యాపారస్థులు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. నష్టాలపాలుకాకుండ ఉండాలన్న యోచనలో ఉన్నారు. దీంతో ఎమ్మిగనూరు ప్రాంతంలో ఉన్న మూడు బార్ల నుండి ప్రభుత్వ ఆదాయానికి గండి పడే పరిస్థితి ఉంది. ఇటు రాష్ట్రంలో మద్యం పాలసీ వల్ల కష్టాలు ఎదుర్కొంటుంటే మరో పక్క దాబాల్లో మద్యం అందుబాటులో ఉండడం ద్వారా ప్రభుత్వం అందించే బార్లు దక్కించుకునేందుకు ఎవ్వరు ముందుకొస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

# ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడు..!

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతున్న టిటిడి కార్యనిర్వాహకులు వెంకటరెడ్డి

కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ హాజరయ్యారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. జ్ఞానమే అమృతమని దాని కోసం విద్యార్థులు నిరంతరం శోధించాలన్నారు. విద్య అంటే కేవలం ఉపాధి కోసమే కాకుండ సమాజ హితానికి ఉపయోగపడే జ్ఞాన సముపార్జన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గాయని, రాజశేఖర్,ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షి,ఏఓ విల్సన్,ప్రిన్సిపల్‌లు కిరణ్మయి,శ్రీనివాసరెడ్డి, యోగా మాస్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



**క్రిడో పాఠశాలలో :** రథసప్తమి పురస్కరించుకుని తాండ్రపాడు వద్దనున్న క్రిడో పాఠశాలలో టిటిడి,హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో సామూహిక సూర్యనమస్కారాల కార్యక్రమానిన అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ యోగాసనాలు సాధన చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. క్రమం తప్పకుండ విద్యార్థులు దైనందిక జీవితంలో యోగా సాధనను అంతర్భాగం చేసుకోవాలన్నారు. అంతకుముందు యోగా గురువు నాగరాజు ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. పాఠశాల డైరెక్టర్ కార్తీక్,ఉపాధ్యాయులుహసీనా,నాగార్జున,నిర్మల,సాయిశ్రీ పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ శిక్ష

**కల్లూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షలకై గట్టి చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా కోర్టు(పిడిజె,కర్నూలు) జడ్జి హత్య కేసులో ముద్దాయి కురువ రవికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష, రూ.5వేలు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. వెంకటరమణ అనే వ్యక్తిని తాండ్రపాడు గ్రామ సమీపంలో గల హంద్రీనీవా సృజల స్రవంతి కెనాల్ గట్టు దగ్గరకు పిలుచుకుపోయి ముద్దాయి రవి తన వద్దనున్న పిడిబాకుతో వెంకటరమణపై దాడి చేసి హతమార్చాడంతో ఈ ఘటనకు సంబంధించి కురువ వెంకటరమణ తండ్రి కురువ చంద్రుడు ఫిర్యాదు మేరకు క్రైంనం :41/2017,యు/ఎస్ 302,201 ఐపిఎస్ కింద కర్నూలు తాలుక పోలీస్‌స్టేషన్ నందు అప్పటి సిఐ మహేశ్వరరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. ప్రస్తుత కర్నూలు తాలుక పోలీస్‌స్టేషన్ సిఐ శ్రీధర్ కేసుకు సంబంధించిన సాక్షులను క్రమం తప్పకుండ వాయిదాలకు కోర్టులో హాజరయ్యేలా చూసి ముద్దాయికి శిక్ష పడేలా ప్రయత్నం చేశారు. అన్ని కోణాల్లో విచారించిన జిల్లా కోర్టు జడ్జి ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష,రూ.5వేలు జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.

# కన్నుల పండుగగా కాశీనీలకంఠేశ్వరస్వామి కళ్యాణం


కాశీనీలంఠేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని వివర్స్ కాలనీలోని కాశీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం పార్వతీదేవి, కాశీనీలకంఠేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాఘ మాసం సందర్భంగా ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని దేవాలయ నిర్వాహకులు తెలిపారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం పురోహితులు సాగరకుమార్ శర్మ జరిపించారు. అలాగే పదకొండవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9గంటలకు నవగ్రహ పూజ, నిర్మలాభిషేకం, 10 గంటకు పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కళ్యాణం, అనంతరం పల్లకోత్సవం, 1గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం కు ఎమ్మిగనూరు, బళ్లారి, ఆదోని, కోడుమూరు, కర్నూలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సూర్య భగవానుని తేజస్సు..సకల ప్రాణికోట్లకు ఓజస్సు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీవేంకటేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయణ ప్రారంభ సూచికగా రథసప్తమి అని పేరు వచ్చిందని పండితులు పేర్కొంటున్నారు. భారతయులు రథసప్తమి రోజును పుణ్యదినంగా భావిస్తూ ఎంతోనిష్టతో పూజలు చేస్తారు. సంజీవనగర్ కోదండ రామాలయంలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో రథసప్తమి వేడుకలు భక్తుల మధ్యన ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌శర్మ బృందం ఆచార్యత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతిపూజ, అష్టదళ పాద పద్మారాధన సేవ అనంతరం సూర్య ఆరాధనలు, సూర్య నమస్కారాలు, కార్యసిద్ధి హోమం, శ్రీధన్వంతరి హోమం, సుదర్శన హోమం, అరుణ హోమం, తదితర హోమాలు నిర్వహించారు అనంతరం పూర్ణాహుతి, మహామంగళహారతులు చేశారు.

**శ్రీభద్రావతి భవనారుషి ఆలయంలో :** పట్టణంలోని శ్రీభద్రావతి భావనారుషి ఆలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో స్వామి అమ్మవారి కల్యాణాన్ని కమణీయంగా నిర్వహించారు. కల్యాణ వేడుకల్లో భాగంగా పవిత్ర గంగా జలాన్ని తీసుకుని అమ్మవారికి, స్వామివారికి అభిషేకాలు చేశారు. భావనారుషి, భద్రావతిదేవి అమ్మవారి కల్యాణోత్సవాన్ని కనులపండుగగా నిర్వహించారు. వేద పండితులు, మహిళలు భారీ సంఖ్యలో కల్యాణాన్ని తిలకించారు. సాయంత్రం స్వామివారి అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం జరిగింది. కార్యక్రమంలో సంఘం నాయకులు వేణుగోపాల్, రోశయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు.

# అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి

**కర్నూలు,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈ నెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని 1-19సం॥ల విద్యార్థులందరికి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరి చేత నులిపురుగుల మాత్రలు వేయించాలని సంబంధిత విద్యా శాఖల అధికారులు,ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. అలాగే హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అల్బెండజోల్ మాత్రలు పిల్లలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఒకవేళ ఆ రోజున మాత్రలు వేసుకోని పక్షంలో వారికి మళ్లీ మాప్‌అప్ కార్యక్రమం ద్వారా ఈ నెల 17వ తేదీన అల్బెండజోల్ మాత్రలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి నవ్య,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఆర్ఓ వెంకట నారాయణమ్మ,డిఎంహెచ్ఓ శాంతికళ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

## ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహనా ర్యాలీ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు క్యాన్సర్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాన్సర్ వ్యాధి యొక్క నివారణ మరియు జాగ్రత్తల గురించి తెలియజేశారు. అలాగే విద్యార్థులకు జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే నష్టాలు, వాటిలో ఉపయోగించే రసాయనాలు క్యాన్సర్ కి కారణం అవుతాయన్నారు . అలాగే పిల్లలను ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ లో వాటర్ తాగడం హానికరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోటి నాగేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్ నిర్మలాదేవి కోఆర్డినేటర్స్ ఏవో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమం ద్వారానే మాదిగలలో చైతన్యం


జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా చేసిన ఉద్యమాల ద్వారానే ఎంతోమంది మాదిగలలో చైతన్యవంతులు అయ్యారని ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్‌మాదిగ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నరసాపు రం గ్రామంలో ఏపి ఎమ్మార్పిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవీన్‌మా దిగ మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ ద్వారా మాది గలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, గ్రామాల్లో ఇప్పటికీ ఎమ్మార్పిఎస్ జెండా రెపరెపలాడుతుందంటే ఆది మాదిగలు పోరాటం చేస్తున్న ఉద్యమమనీ, ఈ ఉద్యమంలో అనేకమంది అసువులు బాశారన్నారు. ఇప్పటికీ ఎస్సి వర్గీకరణ విషయం కొలిక్కి వచ్చిందంటే దాని కొరకు ఎంతో మంది అమరులు ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారందర్నీ స్మరించుకుంటూ గ్రామాల్లో దళిత వాడల్లో ఎమ్మార్పిఎస్ జెండా ఎగురవేసి గౌరవప్ర దంగా స్వేచ్ఛగా జీవించే హక్కు కలిగి ఉండాలని పిలుపునిచ్చా రు. అలాగే మన హక్కుల కొరకు ఇప్పటికే పోరాటాలు చేసి సాధించుకోవాల్సిన అవస రం ఎంతైనా ఉందన్నారు. ఏపి ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు దానియేలు, మండల నాయకులు పుల్లయ్య, కేశన్న, టైలర్ కృష్ణ, ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులు వెంకటే శ్వర్లు, ఎల్లకృష్ణ, పెద్ద హనుమంతు, ప్రసాద్, ప్రసంగి, చెన్నకేశన్న, తిరుపాలు పాల్గొన్నారు.

# 108వ ఏకాదశి మహోత్సవాలకు తరలిరండి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని పిఆర్.పల్లె గ్రామ సమీపంలో స్వయంభువుగా వెలసిన శ్రీ పంచలింగేశ్వరస్వామి దేవస్థానం నందు ఈనెల 8వ తేది శనివారం ఉదయం 9:00 గంటల నుండి గ్రామప్రజలు, గ్రామపెద్దలు మరియు శివస్వాముల ఆధ్వర్యంలో 108వ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 1వ బహుమతి రూ.20,016లు, 2వ బహుమతి రూ.18,016లు, 3వ బహుమతి రూ.16,016లు, 4వ బహుమతి 14,016లు, 5వ బహుమతి రూ. 12,016లు, 6వ బహుమతి రూ.10,016లు, 7వ బహుమతి రూ.8,016లు, 8వ బహుమతి రూ.6,016లు, 9వ బహుమతి రూ. 5,016లు, 10వ బహుమతి రూ. 4,016లు, 11వ బహుమతి రూ. 3,016లు, 12వ బహుమతి రూ.2,016లు దాతలు బాశం పెద్దలింగన్న కుమారులు, పిఆర్.పల్లె, కీశే. అల్లే అంజనరెడ్డి, కీశే. అల్లే చెన్నమ్మ కుమారులు, మనవళ్లు, మనవరాళ్ళు, పిఆర్.పల్లె, ఆవుల కొండారెడ్డి, నల్లమేకలపల్లె, నర్సరీ వినోద్, మదూరు శ్రీరాములు, పిఆర్.పల్లె, కీశే.పసల చిన్ననాగిరెడ్డి కుమారులు పిఆర్.పల్లె, కీశే శేషాద్రిశ్రేష్టి కుమారులు పిఆర్.పల్లె, కీశే. బంటుపల్లి గంగన్న కుమారులు, మనవళ్ళు పిఆర్.పల్లె, జంబులపాటి రఘునాథ్ కుమారుడు జె.శివన్న పిఆర్.పల్లె, పత్రా బాలన్న పిఆర్.పల్లె, కీశే.బంటుపల్లె సత్యం కుమారులు పిఆర్.పల్లె, మదూరి నారాయణమ్మ పిఆర్.పల్లె, బాల వెంకటరాముడు పిఆర్.పల్లె సహాయ సహకారాలతో విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉత్తమ గాయకుడు రూ.1000లు, ఉత్తమ హార్మోనిస్టు రూ.1000లు, ఉత్తమ తబలిస్టు రూ.1000లను దాతలు ఎద్దుల రమణప్ప, చిన్నతిప్పన్న(చిన్నపాపోడు), పి.రంగనాథ్‌రెడ్డిల సహకారంతో అందజేస్తామన్నారు. కావున ఆసక్తి గల వారు ఎంట్రీ ఫీజు రూ.300లు చెల్లించాలని, ఈనెల 8వ తేది రాత్రి 9:00 గంటలకు చీటీలు ఎత్తడం జరుగుతుందన్నారు. మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి లైటింగ్, మైకెసెట్‌ను దాతలు పసల వెంకట్, పత్ర కంబగిరిస్వామిలు వేయించారు. అలాగే మహోత్సవాలకు తరలివచ్చే భక్తులకు, ప్రజలకు దాతలు కీశే. షోడెం కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని షోడెం జయలక్ష్మి వారి కుమారులు శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాలకు 9550103144, 8978984423, 6301479133, 9182205754 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# టిడ్కో గృహాలకు తాళాలు ఇవ్వండి – సిపిఐ డిమాండ్

**ఎమ్మిగనూరు,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు పట్టణంలో అర్హులైన లబ్దిదారులకు టిడ్కో గృహాల మంజూరు పత్రాలు ఇచ్చిన పాలకులు,అధికారులు ఇంట్లో ప్రవేశించడానికి తాళాలు ఎందుకు ఇవ్వడం లేదంటూ సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న,జబ్బర్‌లు ప్రశ్నించారు. మంగళవారం వారు మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డిని కలిసి వినతిప్రతం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసి నిర్మించిన టిడ్కో గృహాలను 2014సంవత్సరం నుండి కాలయాపన చేస్తూ పేదప్రజలకు గూడు లేకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి లబ్దిదారులకు సమావేశాలు ఏర్పాటు చేయడం ప్రతాలు అందించడం పాలకులు పరిపాటిగా మార్చుకున్నారని విమర్శించారు. గూడు లేని నిరుపేదలను ఆదుకోకుంటే సిపిఐ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. శివన్న నగర్ కాలనీలో ఇబ్బందులు పడుతున్న లబ్దిదారులను వెంటనే టిడ్కో గృహాల్లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. అయితే కమీషనర్ గంగిరెడ్డి సానుకూలంగా స్పందించి సచివాలయ ఉద్యోగులకు లబ్దిదారులకు తాళాలు ఇవ్వాలని ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైబూన్,హసీనా,అబ్దుల్లా,రఫిక్,విజయేంద్ర,ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# అరాచకాలు మానుకొని అభివృద్దికి బాటలు వేయాలి


విలేకర్లతో మాట్లాడుతున్న లక్ష్మన్న

**ఎమ్మిగనూరు,మేజర్ న్యూస్ ప్రతినిథి :** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8నె లల నుండి అరాచకాలు సృష్టించడంలో నిమగ్నమై ఉందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు నెరవేర్చకుండ,అభివృద్దికి బాటలు వేయకుండ వైసిపి కార్యకర్తలు,నాయకులను టార్గెట్ చేసుకొని దాడులకు పాల్పడుతూ వస్తున్న చర్యలు మానుకోవాలని వైకాపా జిల్లా కార్యదర్శి కోటెకల్ లక్ష్మన్న మండిపడ్డారు. ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లు భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని ఇది మానుకోకపోతే రానున్న రోజుల్లో చర్యకు ప్రతి చర్యలు చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. తిరుపతిలో కార్యకర్త కౌశిక్,టౌన్ బ్రాంచ్ చైర్మన్ వాసుదేవపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేటర్లను కిడ్నాప్ చేయడం మరింత దారుణమన్నారు.

# కొలిమిగుండ్లలో మెగా కంటి వైద్య శిబిరం


పరీక్షలు చేస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** కొలిమిగుండ్ల మండలంలోని శివాలయంలో రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆశిస్సులతో, షాబానా ఐ కేర్ మరియు కొలిమిగుండ్ల పిహెచ్ డాక్టర్లు, చేయూత ఫౌండేషన్ వారిచే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సి.ఐ రమేష్ బాబు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి , బి.పి మరియు షుగర్ పరీక్షలు చేయించుకొనుటకు ప్రజలు త్సాహంతో ముందుకు వచ్చారు. గూడూరు నాగేశ్వర రెడ్డి, ఉలవల నరసింహుడు, పోరెడ్డి చిన్నపురెడ్డి, గూడూరు నాగార్జున రెడ్డి, బ్రిడ్స్ రవి, కదిరి శేఖర్ రెడ్డి, ఎద్దుల వెంకటేష్, మాజీ సర్పంచ్ సీతారామయ్య, రాజనేని చంద్ర మోహన్, బొట్టుస్వామి, టైలర్ వెంకట్రాముడు, డిష్ గోపాల్, బుగ్గ రాముడు, మంద వెంకటేష్, బాషా, చిరంజీవి, సి. చంద్ర మరియు ఎన్డీయే కూటమి న నాయకులు పాల్గొన్నారు.

# బిజినవేములలో పొలం పిలుస్తోంది


పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఏవో నిరంజన్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని బిజినవేముల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం వివిధ పంటల్లో వస్తున్న దిగుబడి, మార్కెట్ రేట్ల గురించి రైతులతో చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు డిజిటల్ అగ్రికల్చర్‌లో భాగంగా ప్రతి రైతు సేవా కేంద్రాలలోని రైతులందరికీ అగ్రిస్టార్ట్ ప్రాజెక్టు కింద పార్మర్ రిజిస్టర్ అసైన్డ్ అప్లికేషన్ ద్వారా రైతులను నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. వీటి వల్ల రాబోయే కాలంలో వ్యవసాయం, సంక్షేమ అభివృద్ధి పథకాలు రూపకల్పన చేయుటకు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు. కేంద్రం అందించే పీఎం కిసాన్ పథకంలో అర్హత సాధించాలంటే తప్పని సరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ నమోదుకు పాసుపుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింకైన మొబైల్ నంబర్ రైతు సేవా కేంద్రంలో అందించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# 80 బన్నూరు సొసైటీ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం


కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో మండల వ్యవసాయాధికారి కృష్ణారెడ్డి, 80 బన్నూరు సొసైటీ సీఈవో చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ వెంకటరమణరెడ్డి హాజరై కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతులు నష్టపోకుడదనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర క్వింటాల్‌కు రూ.7550 ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది కాబట్టి రైతులు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే కందులు అమ్ముకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 80 బన్నూరు సొసైటీ సిబ్బంది శివమోహన్, హరిప్రసాద్, మహేష్, టీడీపీ నాయకులు అబ్దుల్ రవూఫ్, వెంకటరమణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# హైరిస్క్ గర్భవతులకు వైద్యుల సూచనతో ఆరోగ్య సేవలు అందించాలి


మాట్లాడుతున్న వైద్యాధికారి

**కల్లూరు,మేజర్ న్యూస్ :** హైరిస్క్ గర్భవతులకు వైద్యాధికారి సూచనలతో రెఫర్ చేసి సమయానుసారం ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులుశెట్టి అన్నారు. మంగళవారం కల్లూరులోని పిహెచ్‌సిలో నిర్వహించిన ఆశా సమీక్ష సమావేశం నందు ఆయన మాట్లాడుతూ ఆశా యాప్ నందు అర్హులైన దంపతుల సేవలు, ఐరన్ మాత్రల పంపిణీ, విటమిన్ ఎ ద్రావణ పంపిణీ,నవజాత శిశు సేవల వివరాలను క్రమం తప్పకుండ అమలు చేయాలన్నారు. ఆడపిల్లల ప్రాముఖ్యత మరియు తాత్కాలిక గర్భనిరోధక పద్ధతుల గురించి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మోతీలాల్ నాయక్,ఆరోగ్య విద్యా బోధకురాలు పద్మావతి,పిహెచ్‌ఎన్ నాగమ్మ,ఆరోగ్య పర్యవేక్షకులు మంజుల,సంపత్‌కుమార్,సత్యం,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్త ఆముదాల నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తేనే విద్యుత్ బిల్లులు చెల్లింపు

**కర్నూలు టౌన్,మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారులు మోసపోకూడదని విద్యుత్ శాఖ ఆన్‌లైన్ పేమెంట్లను దరికి చేర్చింది. ఇందులో భాగంగా విద్యుత్ బిల్లులు చెల్లించే వారు వారి వారి మొబైల్ ద్వారా ఎక్కడున్నా బిల్లు చెల్లించే వెసులుబాటు కల్పించిందని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉమాపతి వెల్లడించారు. ప్రజలందరు వారి వారి సెల్‌ఫోన్‌ల ద్వారా క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి విద్యుత్ బకాయిల బిల్లులు చెల్లించాలని తెలిపారు. అలాకాకుండ సెల్‌ఫోన్ల ద్వారా ఇతర యాప్‌లతో బకాయిలు చెల్లిస్తే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడిపోతారని ఆయన హెచ్చరించారు. ఎలాంటి మోసాలకు గురికాకుండ ఉండడానికే ఏపిఎస్‌పిడిసిఎల్ ఒక లింక్‌ను అందించిందని ఆ లింక్ ద్వారానే బిల్లులు చెల్లించుకుంటే నేరుగా విద్యుత్ శాఖ ఖాతాలో జమవుతాయన్నారు. ఇది ప్రతిఒక్కరు గుర్తుంచుకుని ముందుకు పోవాలని సూచించారు.

# గడ్డివాములు గద్దం.. లక్ష ఆస్తినష్టం


రైతులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్దపూదిళ్ల గ్రామంలో రెండు గడ్డి వాములు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే పెద్దపూదిళ్ల గ్రామానికి చెందిన రైతులు బెస్త క్రిష్టయ్య, బెస్త శేఖర్ లకు చెందిన రెండు గడ్డివాములు అగ్నికి ఆహుతై య్యాయి. గడ్డివాములు ఒక్కొక్కటికి రూ.50వేలు విలువ ఉంటుందని, రెండు కలిపి దాదాపు లక్ష వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు. కావున ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. అగ్నిప్రమాదం జరిగిందన్న సమాచారం అందుకున్న డోన్ అగ్నిమాపక సిబ్బంది గ్రామానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

**బాధిత రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ :** గడ్డివాములు దగ్ధమైయాయన్న విషయం తెలుసుకొని బాధిత రైతులను మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పరామర్శించారు. అనంతరం వారికి ఆమె రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట పెద్దపూదిళ్ల టిడిపి నాయకులు గద్దం ప్రసాద్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, ఎద్దు లద్దొడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఖాజాపీ రా, గద్దం అంకిరెడ్డి, సంజీ వరెడ్డి తదితరులు ఉన్నారు.


మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

## శ్రీమఠంలో రథసప్తమి వేడుకలు


మఠం చుట్టు అంబర్‌లో స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో రథసప్తమి వేడుకలను పీఠాధిపతి శ్రీసుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తి ప్రహ్లద రాయలుకు పూజలు నిర్వహించి చెక్క, బంగారు, వెండి, అంబారి నవరత్న రథోత్సవాలను వివిధ దేవత చిత్రపటాలను ఊరేగించారు. అనంతరం వేద పండితుల మంత్రోశ్చరణ మధ్య, మంగళ వాయిద్యాలతో అశేష జనసంద్రోహం మధ్యలో రథోత్సవాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్ జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహా, పిఆర్ఓ వ్యాసరాజాచార్, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## కోడుమూరులో వైసీపీకి ఎదురు దెబ్బ

### కోట్ల సమక్షంలో టీడీపీలో చేరిక



**కర్నూలు, మేజర్ న్యూస్ :** కోడుమూరు నియోజక వర్గానికి చెందిన కున్నూరు, మాచాపురం, పాలకుర్తి, పి.కోటకొండ, గోరంట్ల గ్రామాలకు చెందిన సుమారు 300 మంది వైసిపి కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారు మంగళవారం డోన్ శాసన సభ్యులు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కోడుమూరు నియోజకవర్గ పార్టీ నేతలు మాజీ సర్పంచ్ సీబీ లతమ్మ, మధు రెడ్డి, పరమేశ్వర రెడ్డి, హేమాద్రి రెడ్డి, రాంబాబు, మల్లి గౌడ్ లు వీరిని టీడీపీ లో చేర్పించ డానికి కృషి చేశారు. ఈ సందర్భంగా కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆవేదన చెందారు. అయినా ప్రజలు టీడీపీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం శ్రమిస్తున్న తీరు ప్రపంచ దేశాల ఆర్థికవేత్తలు, పారిశ్రామికవేత్తలనే కాకుండా రాజకీయ ప్రముఖులను ఆశ్చర్యపరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో వైసిపి కి భవిష్యత్తు లేదని ఆ పార్టీ నేతలు గ్రహించారని కోట్ల అన్నారు. దీని కారణంగా వైసిపి కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో ఎరుకలి నాగరాజు, ఎరుకలి నర్సి, ఎరుకలి మద్దిలేటి, ఎరుకలి ఎల్ల కృష్ణ, ఎరుకలి రవి కుమార్, ఎరుకలి శ్రీను, ఎరుకలి ఆనంద్, ఎరుకలి ధనుంజయ్, ఎరుకలి కోనయ్య, మచపురం చంద్ర, కేబీ నరసి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## కుష్టువ్యాధి నియంత్రణకు కృషి చేద్దాం

### – వైద్యాధికారిణీ డాక్టర్ వాణిశ్రీ




**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** కుష్టువ్యాధి నివారణకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ వాణిశ్రీ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆశవర్కర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనుమానిత కేసులను ఆన్‌లైన్ నందు వందశాతం పూర్తి చేయాలన్నారు. అలాగే ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో గర్భిణీస్త్రీలు, బాలింతల నమోదు ఆన్‌లైన్ నందు చేయాలని, ప్రపంచ క్యాన్సర్ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని క్యాన్సర్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలందరికీ క్యాన్సర్ పరీక్షలు అనే నినాదంను ప్రజల్లోకి తీసుకెళ్ళి పరీక్షలు చేయాలన్నారు. అలాగే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఈనెల 10వ తేదిన నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం నందు ఒక సంవత్సరం వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు అన్ని అంగన్‌వాడి కేంద్రాలు, పాఠ శాలలు, కళాశాలలోని పిల్లలందరికీ, ఒక సంవత్సరం వయస్సు చిన్నారు లకు 200 మిల్లి గ్రాములు, 2 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్స రాల వయస్సు వారికి 400 మిల్లి గ్రాములు ఆల్‌బెండజోల్ మాత్రలను నిమిలించి, మింగించాలన్నారు. ఈ సమావేశంలో ఆరోగ్య విధ్యాబో దకుడు రాఘవేంద్రగౌడ్, గంగాదేవి, మనోహర్‌రెడ్డి, ప్రసన్న, శ్రీనివాస్, రోజా, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో రథసప్తమి వేడుకలు


పూజలందుకుంటున్న సూర్యనారాయణుడు

**అవుకుమేజర్,న్యూస్:** రథ సప్తమి వేడుకలు సందర్భంగా అవుకు మండలం లోని శివవరం గ్రామంలో వెలసిన శ్రీ సూర్యనారాయణస్వామి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజాము నుంచే పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. స్వామి వారికి అభిషేకము , అర్చన అనంతరం అందంగా అలంకరించి భక్తులచేత దర్శింపజేశారు. ఈ దేవాలయం 1500 సంవత్సరములో చాళుక్య భీముడైన రాజు చేత నిర్మింపబడిన అత్యంత పురాతనమైన దేవాలయము ఈ దేవాలయములో సూర్యనారాయణుడితోపాటు దక్షాప్రజాపతి , లక్ష్మి చెన్నకేశవులు, పార్వతీ పరమేశ్వరులు, సుబ్రమణ్యేశ్వరుడు తదితర ఉపాలయాలు ఉన్నాయి. ఉదయం నుంచే చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా వచ్చి ఈ స్వామి వారిని పూజించి తీర్థప్రసాదాలను తీసుకున్నారు. శివవరం ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తాదులకు ఉపాహారము, భోజనము అన్ని ఏర్పాట్లు కావించారు. అంతేకాకుండా అక్కడ ఏర్పాటు చేసిన చెక్క భజన కార్యక్రమము, కోలాటం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. అంతేకాకుండా కలవ కొలను ప్రసాద శర్మచేత రథసప్తమి ప్రాముఖ్యతను ప్రవచనము ద్వార వివరించారు. ఈ ఆలయంలో ఎటువంటి ఎండాకాలమైనా చల్లదనాన్ని కలిగి ఉండ టం ఈ ఆలయ నిర్మాణం ప్రత్యేకత అని గ్రామస్థులు తెలిపారు. సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో భక్తుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవుకు ఎస్.ఐ రాజారెడ్డి సిబ్బందితో బందోబస్తు కార్యక్రమాన్ని చేపట్టారు.


బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్.ఐ రాజారెడ్డి

## జీవన మనుగడకు తోడ్పాటును అందిస్తున్న ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడు


పూజలందుకుంటున్న సూర్యనారాయణుడు

**కల్లూరు,మేజర్ న్యూస్ :** జీవన మనుగడకు తోడ్పాటును అందిస్తున్న ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడు అని మాజీ ఎమ్మెల్యే,నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. రథసప్తమి పురస్కరించుకుని మంగళవారం గుత్తి పెట్రోల్‌బంకు వద్దనున్న సూర్య భగవాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్య నమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరు బాగుండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈయన వెంట 29వ వార్డు కార్పొరేటర్ సంఘాల సుదర్శన్‌రెడ్డి, ఎద్దుల శివారెడ్డి,సూర్యభగవాన్ ట్రస్టు చైర్మన్ రామకృష్ణ,ధనుంజయాచారి తదితరులు పాల్గొన్నారు.

## రబీలో సాగు చేసిన పంటలకు ఈకేవైసీ చేయించుకోవాలి

### – మండల వ్యవసాయాధికారి కృష్ణారెడ్డి


పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయాధికారి కృష్ణారెడ్డి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రబీలో వివిధ రకాల పంటలు సాగు చేసిన మండలంలోని రైతులందరూ తప్పక ఈకేవైసీ చేయించుకోవాలని, ఈకేవైసీ చేయించుకోవడం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, పథకాలు తీసుకోవడానికి అనువుగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని 80 బన్నూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసి కందులను అమ్ముకోవడానికి మండలంలోని 80 బన్నూరు సొసైటీ నందు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని, కందులు అమ్ముకోవాల్సిన రైతులు కేంద్రంలో అమ్ముకోవచ్చునని ఆయన తెలిపారు. ముందుగా రైతులు రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకొని గోనెసంచులు 80 బన్నూరు సొసైటీలో తీసుకోవాలని తెలిపారు. రైతులు కందులకు ప్రభుత్వం రూ.7550 ధర నిర్ణయించిందని, దళారులను నమ్మి మోస పోకుండా కంది రైతులు ప్రభుత్వానికే అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



రథశాల వద్ద పూజలు నిర్వహిస్తున్న అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రథ సప్తమి పర్వదినాన్ని పురష్కరించుకొని ఆలయ వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, శాంతారాం భట్, హనుమంతు శర్మల వేదమంత్రాలతో దేవాదాయ శాఖ ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్, ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డిలచే రథశాల వద్ద గణపతి పూజ, పుణ్యాహవాచనం, వాస్తుపూజ, కళశ పూజలు నిర్వహించి సూర్య నమస్కారాలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రథంపై కొలువు తీరిన సూర్య భగవానుడికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక హోమాలను నిర్వహించి రథాంగ పూజలను నిర్వహించిన అనంతరం రథ శాల నుంచి రథాన్ని బయటకు చేర్చారు. మహాశివరాత్రి పర్వదినం రోజున నిర్వహించే రథోత్సవానికి ఈ రథాన్ని సిద్ధం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసప్రసాద్, ప్రధాన అర్చకులు అర్జునశర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.



రథాన్ని బయటకు లాగుతున్న దృశ్యం

## జిల్లా ఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



జిల్లా ఎస్పీతో కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు,మేజర్ న్యూస్ :** ఇటీవల నూతనంగా కర్నూలు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్‌ను పాణ్యం మాజీ ఎమ్మెల్యే,నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

# సృజనాత్మకతను వెలికితీసేందుకే బాలోత్సవం

- 6,7తేదీల్లో ఇండస్ పాఠశాలలో నిర్వహణ
- జిల్లా వ్యాప్తంగా హాజరు కానున్న 2వేల మంది విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకమైన నైపుణ్యాలను వెలికి తీసేందుకే బాలోత్సవం కార్యక్రమాలను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని ఉత్స వ కమిటీ గౌరవ అధ్యక్షులు విద్యావేత్త పుల్లయ్య,ఉపాధ్యక్షుడు డాక్టర శంకర్‌శర్మలు అన్నారు. మంగళవారం రవీంద్ర పాఠశాలలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును సమాజ నిర్మాణానికి అందించాలనే లక్ష్యంతో బాలోత్సవాలను నిర్వహిస్తున్నామని అందుకు తగ్గట్లు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 6,7వ తేదీల్లో ఇండస్ పాఠశాల ఆవరణలో నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. బాలోత్సవాలను ఈ ఏడాది సుమారు 2వేల మంది విద్యార్థులతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బాలోత్సవాలలో అకాడమిక్,కల్చరల్ ఈవెంట్లతో పాటు వ్యాసరచన,చిత్రలేఖనం,శాస్త్రీయ నృత్యంతో పాటు మరో 35రకాల ఈవెంట్లను పోటీలుగా నిర్వహిస్తున్నామ న్నారు. ప్రధాన వేదికకు కళ్యాణమ్మ వేదికగా,2వ వేదికకు గాదె సుబ్బారెడ్డి వేదికగా నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షులు పిబివి సుబ్బయ్య,ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శేషయ్య,అకాడమిక్ విభాగం కన్వినింగ్ కమిటీ సభ్యుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ శంకర్‌శర్మ

# హెచ్ఓడిలతో సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న డా వెంకటేశ్వర్లు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాలులో వివిధ విభాగాల హెచ్ఓడీలతో ఎన్ టిఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పిటల్,పలు అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎన్‌టిఆర్ వైద్య సేవకు సంబంధించిన కొత్త టార్గెట్లను మరింతగా ఇంక్రీజ్ చేసి ఇంప్లిమెంటేషన్ చేయాలని సంబంధించిన హెచ్ఓడిలకు ఆదేశించారు. ఆసుప్రతిలోని ఈ హాస్పిటల్‌లో ఇంప్లిమెంటేషన్ ఇంకా బాగా ఇంప్రూవ్‌మెంట్ చేయాలన్నారు. వైద్య పరీక్షల విభాగమునకు సంబంధించి ఒక అధికారిని(ఆర్ఎంఓ) ప్రత్యేకంగా పర్యవేక్షణకు నియమించుట జరిగిందన్నారు. ఆసుపత్రి పర్యవేక్షకులు వారి ఆద్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కెఎంసి వైస్ ప్రిన్సిపల్ డా. రేణుక దేవి,ఆసుప్రతి సిఎస్ఆర్ఎంఓ డా వెంకటేశ్వరరావు,హెచ్‌డిఓస్ డా శ్రీనివాసులు,డా ఇక్బాల్,డా హుస్సేన్,డా లక్ష్మీభాయి,డా మాధవి శ్యామల,ఆసుప్రతి అడ్మినిస్ట్రేటర్స్ డా కిరణ్‌కుమార్,ఆసుపత్రి ఏడి మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కనీస మద్ధతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రైతులు శ్రమించి పండించి న వంటకు కనీసమద్ధతు ధర అందించడమే ప్రభుత్వాల లక్ష్యమని మార్కెఫెడ్ డిఎం హరినాథ్, నాఫె డ్ రాష్ట్ర మేనేజర్ టిఎన్. శర్మలు అన్నారు. వారు ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ ఎడిఏ రాంమోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణస్వామి, వ్యవసాయాధికారుల తో కలిసి మంగళవారం కందుల కొనుగోలు కేం ద్రాన్ని మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ ఎడిఏ రాంమోహన్రెడ్డి మాట్లాడుతూ కనీసమద్ధతు ధర రైతులకు అందించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 5,873ఎకరాల్లో 2415మంది రైతులు కంది వంటను సాగుచేశారన్నారు. ఇందుకు సంబంధించి రైతుసేవాకేంద్రాల్లో వ్యవసాయసిబ్బంది రిజిస్ట్రేషన్లు చేయడం ప్రారంభించారన్నారు.



రిజిస్ట్రేషన్ చేయించిన తర్వాత రైతులకు మెసేజ్ వచ్చినవెంటనే వ్యవసాయమార్కెట్ యార్డులోకందులను విక్రయించుకోవాలని సూచించారు. మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ హరినాథ్ మాట్లాడుతూ కందులు మార్కెట్ ధర రూ.6,500 నుంచి రూ. 7000 వరకు ఉందన్నారు.ప్రభుత్వం క్వింటాలుకు కనీసమద్ధతు ధర రూ.7,500గా నిర్ణయించిందన్నారు. ఒక రైతు నుంచి గరిష్టంగా ఒకరోజు 40 క్వింటాళ్లు కొనుగోలు చేస్తారన్నారు. అధికంగా ఉన్న రైతు నుంచి మరుసటిదినం కొనుగోలు చేయవచ్చునన్నారు. జిల్లాలో డోన్, ప్యాపిలి, బేతంచర్లలో కందికోత పూర్తి కావడంతో 500టన్నుల కందులు కొనుగోలు చేసినట్లు తెలియజేశారు. రాబోవు వారంలో ఆళ్లగడ ప్రాంతంలో కోతలు మొదలవుతున్నందున మార్కెట్ ధర తక్కువగా ఉండటం తో రైతులు మదతుధరకు కొనుగోలు కేంద్రంలో రై తులు విక్రయించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని హరినాథ్ కోరుతున్నారు. నాఫెడ్ రాష్ట్రశాఖ హైదరాబాద్ బ్రాంచి మేనేజర్ టిఎన్. శర్మ మాట్లాడుతూ కేంద్రప్రభు త్వం ఆధ్వర్యంలో స్టేట్ ఏజెన్సీగా మార్కెఫెడ్ ద్వా రా కందులు కొనుగోలు చేస్తారన్నారు. రాష్టంలోని ఏడుజిల్లాలలో మార్కెట్ యార్డుల ద్వారా కందులను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయశాఖ ఎడిఏ రాంమోహన్రెడ్డి ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణస్వామి, మండల వ్యవసాయాధికారులు ఆళ్లగడ్డ కిషోర్ కుమార్ రెడ్డి, రుద్రవరం నాగేంద్ర, చాగలమర్రి రంగనేతాజీ, శిరువెళ్ల సుధాకర్, ఆళ్లగడ్డ మార్కెట్ డిసి ఎం ఎస్ సూపర్ వైజర్ ప్రవీణ్,నియోజకవర్గ జనసేన నాయకులు మైలేరిమల్లయ్య, ఎఇఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

- ఆహార అలవాట్ల ద్వారా క్యాన్సర్‌ను నియంత్రించవచ్చు
- డాక్టర్ సహదేవుడు
- మనోధైర్యం, సరైన చికిత్సచే క్యాన్సర్‌ను ఎదిరించవచ్చు
- సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఎండీ మారుతి కుమార్



డాక్టర్ సహదేవుడిని సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సోసైటీ సభ్యులు

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో నేషనల్ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు పీపీటీ స్లైడ్స్ ద్వారా వివిధ రకాల క్యాన్సర్ ఛాయాచిత్రాలతో అవగాహన కల్పించారు. పిల్లలకు తల్లి పాలు ఇవ్వని మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అలాగే పొగాకు, గంజాయి, డ్రగ్స్, ఫాస్ట్ ఫుడ్, జింక్ ఫుడ్, ఒత్తిడి తదితర కారణాలతో క్యాన్సర్ వస్తుందని అన్నారు. ఆత్మవిశ్వాసం, సరైన చికిత్సచే క్యాన్సర్‌ను జయించవచ్చని ఆయన వివరించారు. బాలికలకు హెచ్‌పీవీ హుమెన్ పపిలోమ వైరస్ వ్యాక్సిన్ వేయించడం ద్వారా మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నియంత్రించవచ్చునని ఆయన తెలిపారు. సెవెన్ హిల్స్ హాస్పటల్ ఎండీ, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ ఆర్ మారుతికుమార్ మాట్లాడుతూ తన అనుభవాలను, బాధలను ఆత్మవిశ్వాసంతో కోలుకున్న విధానాన్ని, మనోధైర్యంతో దేన్నైనా జయించవచ్చునని విద్యార్థులకు వివరించారు. అనంతరం డాక్టర్ సహదేవుడిని ప్రిన్సిపల్ వేణుగోపాల్, రెడ్‌క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఘనంగా సత్కరించారు.

# జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన షణ్ముఖశ్రీ



షణ్ముశ్రీతో ఉపాధ్యాయ బృందం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఎడ్యూకేషనల్ ఎపీ ఫణి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రతిభా ఉపకారవేతనాల అర్హతకు నిర్వహించే ఈఈఎంపి ఫలితాలను సోమవారంనాడు విడుదల చేశారు. ఈ పరీక్షా ఫలితాల్లో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి. షణ్ముఖశ్రీ జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థినీని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఫిబ్రవరి 8వ తేదీన విజయవాడలో బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

# ఇద్దరు మైనర్ విద్యార్థినీలు మిస్సింగ్

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఇరువురు మైనర్ విద్యార్థినీలు కనిపించడం లేదని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్.ఐ వెంకట సుబ్బయ్య తెలిపారు. నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం మజరా గ్రామమైన జిల్లెల గ్రామానికి చెందిన సూరబోయిన ఏసురత్నం కుమార్తె సూరబోయిన కల్పన (15) నందివర్గం జెడ్‌పి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నది అలాగే సూరబోయిన మోహన్ కుమార్తె సూరబోయిన కీర్తి (18) పాణ్యం ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజ్ నందు మొదటి సంవత్సరం చదువుతుంది. వీరిరువురు రోజుమాదిరిగానే సోమవారం ఉదయం స్కూలు, కాలేజికి వెలుతున్నామని జిల్లెల గ్రామం నుండి బయలుదేరి వెళ్లారు. వారు ఇంటికి రాకపోవడంతో వారి తల్లిదండ్రులు సదరు స్కూల్, కాలేజిలో విచారించగా వారు హాజరు కాలేదని తెలిపారు. అమ్మాయిల ఆచూకి కనబడకపోవడంతో మంగళవారంనాడు నందివర్గం పోలీసు స్టేషన్ నందు సూరబోయిన కల్పన తల్లి అరుణ కుమారి ఫిర్యాదు మేరకు నందివర్గం ఎస్.ఐ వెంకట సుబ్బయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే బుడ్డాకు రుణపడి ఉంటాం - ఇస్తేమా కమిటి

**- ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిని ఇస్తేమా కమిటి, మతపెద్దలు**



**ఎమ్మెల్యే బుడ్డాను సన్మానిస్తున ఇస్తేమా కమిటిన్ని ముస్లీం మత పెద్దలు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరులో అత్యంత భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో నిర్వహించిన ఇస్తేమా కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ముస్లీంలమంతా రుణపడి ఉంటామని, ఇస్తేమా కమిటి, ముస్లీం మత పెద్దలు అన్నారు. మంగళవారం ఇస్తేమా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించి విజయవంతం చేసేందుకు శక్తివంచనలేకుండా కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా ఇస్తేమా ఆత్మకూరులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హయంలో జరగడం సంతోషకరమని అన్నారు. ఇస్తేమా అంటేనే ఎంతో ఉత్సాహాన్ని చూపించి అందరికి దేవుళ్లు ఒక్కటేనని, తనవంతు సహాయం చేసేందుకుఎమ్మెల్యే ముందుకు రావడం ముస్లీంలు చేసుకున్న పుణ్యమేనని అన్నారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుతో చర్చించి మంత్రి, కలెక్టర్ల సమన్వయంతో రెండు కోట్లు మంజూరు చేయించారని అన్నారు. అన్ని శాఖల అధికారులను పురమాయించి ఇస్తేమాకు కట్టుదిట్టమైన భద్రతా, వసతి ఏర్పాట్లను చేసి ఇస్తేమాకు ఇలాంటి ఇబ్బందులు కలకుండా చూసిన ఎమ్మెల్యే బుడ్డాను అల్లా చల్లగా చూసి దీవిస్తారని అన్నారు. అనంతరం బుడ్డా మాట్లాడుతూ ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొనే ఇస్తేమాకు తనవంతు సహాయం చేశానని, ముస్లీంలతో అన్ని వర్గాల ప్రజలకు సహకరించి ఏ క్యార్యక్రమం జరిగినా విజయవంతంగా ముగిసేలా చూడడం, దానికి అవసరమైన నిధులను మంజూరు చేయించడం తన బాధ్యత అని అన్నారు. ఇస్తేమాకు సహకరించిన కలెక్టర్, ఎస్పి, ఇతర అధికారులకు ముస్లీంల తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్తేమా కమిటి షాబుద్దీన్, నూర్‌బేగ్, షాలిఫైలమాన్, జాకీర్, గౌస్‌లాజం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో ఈ నెల 11 నుండి శ్రీ తాత లాలుస్వామి ఉరుసు ఉత్సవాలు



దర్గా (ఫైల్‌ఫోటో)

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ఈ నెల 11 నుండి 13 వరకు శ్రీ తాతయ్య శ్రీ లాలుస్వామి ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ పెద్దలు తెలిపారు.ఈ నెల 11న గంధం ,12 న ఉరుసు, 13న కిస్తీ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ నెల 11న జరిగే గంధం కార్యక్రమాలకు పలు గ్రామాల నుండి తరలివచ్చే మంగళవాయిద్య కారులు మరియు డప్పు వాయిద్యకళాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ నెల 12న బుధవారం రాత్రి మా టివి కళాకారుల చే రేలారేరేలా జానపద కార్యక్రమం నిర్వమిస్తామని అన్నారు.అలాగే క్రికెట్ పోటీలు ,కబ్బడీ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేస్తామన్నారు. పాలపండ్ల వృషభాలకు బండలాగుడు పందెలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేస్తామని ఆ గ్రామ శ్రీ తాతయ్యలాలుస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు,ఉరుసు సందర్భంగా ఈ నెల 11 నుండి 13 వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

# అక్రమ కట్టడాలు తొలగించాలి



**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఆర్ అండ్ బి పంచాయతీరహదారుల్లో అక్రమంగా ఉన్న నిర్మాణాలు తొలగించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో రహదారికి ఇరువైపులా కొలతలు వేశారు వారం రోజుల క్రితమే దుకాణదారులందరికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు రహదారిలో అక్రమ నిర్మాణాల వల్ల ప్రజలకు అసౌకర్యాలు కలుగుతున్నాయని బస్సులు నిలవడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని వాహనాల రాకపోకలు ప్రజల రద్దీ ఎక్కువైందన్నారు. ప్రజల సౌకర్యం కొరకు అక్రమ కట్టడాలు తొలగింపుకు శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు ప్రజలందరూ అధికారులకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రంగనాయక్,పంచాయతీ కార్యదర్శి నాగశేషులు, సర్వేర్ పకీరయ్య,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** యోగా ప్రతి ఒక్కరి దిన చర్యలో భాగం కావాలని యోగా గురువు ఇల్లూరి రామూర్తి అన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వార సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చున్నారు. మంగళవారంనాడు రథసప్తమిని పురస్కరించుకొని స్థానిక ఆర్యవైశ్య భవనం నందు తెల్లవారుజామున 5ః30నిముషాల నుండి 7గంటల వరకు ప్రత్యేక సూర్య నమస్కారాలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు ఇల్లూరి రామమూర్తి మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా ప్రత్యేకంగా 54సార్లు సూర్య నమస్కారాలు చేశామన్నారు. బనగానపల్లె ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పోస్టాఫీసు వద్ద ఉన్న వాసవీ భవనం నందు ప్రతిరోజు యోగా ఆసనాలు నేర్పించడం జరుగుతుందని ఆసక్తి గల వారు ఈ కార్యక్రమానికి తెల్లవారుజామున 5ః30నిముషాలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనగోపాల్, సూర్య శేఖర్, బొబ్బల మద్దిలేటి రెడ్డి, బొబ్బల దివాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**యోగాసనాలు వేస్తున్న దృశ్యం**

# బొలెరో ద్విచక్రవాహనం ఢీ ..ఒకరి పరిస్థితి విషమం

**ఓర్వకల్లు ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమయాజుల పల్లె దగ్గర జాతీయ రహదారి పై మంగళవారం బొలెరో ద్విచక్ర వాహనం ఢీకొని న సంఘటనలో ద్విచక్ర వాహనదారుని పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చెన్నంశెట్టిపల్లె గ్రామానికి చెందిన పాండురంగస్వామి ద్విచక్ర వాహనం, బొలెరో వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పాండురంగస్వామికి తీవ్రగాయాలై పరిస్థితి విషమంగా ఉందని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ప్రభుత్వఆస్పత్రికి తరలించారని తెలిపారు. ఈ సంఘటన పై ఫిర్యాదు ఇంకా రాలేదని సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని ఎస్ఐసునీల్ కుమార్ తెలిపారు.

# నులి పురుగుల నివారణకు అందరూ సహకరించాలి



**సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డాక్టర్ విద్యాసాగర్**

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** నులి పురుగులు నివారించేందుకు ఈనెల 10న నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రేవనూరు పీహెచ్‌సీ డాక్టర్ విద్యాసాగర్ కోరారు. రేవనూరు ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు నులి పురుగుల నివారణ కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నులి పురుగుల వల్లన విద్యార్థులు పలు ఆరోగ్య స మస్యలు ఎదుర్కొంటారని, దీని వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని నివారించేందుకు ప్రభుత్వం చేపట్టుతున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి అర్హులైన చిన్నారులను గుర్తించాలని అన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రీ సర్వే సక్రమంగా నిర్వహించాలి.. ట్రైనీ కలెక్టర్ కళ్యాణి



**సమావేశంలో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ కళ్యాణి**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్మాకంగా చేపట్టిన రీసర్వే పనులు సక్రమంగా నిర్వహించాలని ట్రైనీ కలెక్టర్ కళ్యాణి కోరారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో తహసీల్దార్ కార్యాలయ నంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సర్వేకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్, వీఆర్వోలు, సర్వేయర్తతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే పనులు పగడ్బందీగా నిర్వహించాలని తప్పులు జరగకుండా చూడాలని కోరారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించడం వలత్ల అధిక లాభాలు వస్తాయని సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, నరేంద్రరెడ్డి, ఉద్యానశాఖ అధికారి నాగరాజు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు శ్రీధర్‌రెడ్డి, డిపిఎం నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఇచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభిస్తున్న తీరుతెన్నులను సమీక్షిస్తూ రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో రైతుల అవగాహన కోసం ఐదు మోడల్ ప్రాజెక్టులు ఎంపిక చేయాలని సూచించారు. ఇందులో అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల, హాస్టల్, రెండు మహిళా స్వయం సహాయ సంఘాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం మరింత మెరుగుపరిచే విధంగా అధికారులు పనిచేయాలన్నారు.

**ప్రకృతి వ్యవసాయ పొలాల పరిశీలన :** నంద్యాల మండలం పాండురంగాపురంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభిస్తున్న రైతుల పొలాలను జిల్లా కలెక్టర్ రాజకుమారి పరిశీలించారు. మంగళవారం గ్రామంలోని మధుసూధన్‌రెడ్డి, కేశవరెడ్డి పొలాలను పరిశీలించి వారు అవలంభిస్తున్న విధానాలను సమీక్షించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి అనుభవాలను స్వయంగా తెలుసుకున్నారు. రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ రసాయన రహిత సాగుతో వచ్చిన లాభాలను కలెక్టర్‌కు వివరించారు. పాండురంగాపురంలోనే నేచురల్ ఫార్మింగ్ ద్వారా తయారు చేస్తున్న ఊరగాయలు, స్నాక్స్ తయారీ కార్యక్రమాలను పరిశీలించారు. స్థానిక తయారీదారులతో మాట్లాడి వారి ఉత్పత్తుల విస్తరణ, మార్కెట్ అవకాశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాండురంగాపురం సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ నాయకులు పాల్గొన్నారు. అనంతరం చాపిరేవుల గ్రామంలో తేనే సంస్కరణ కార్యకలాపాలను పరిశీలించి తేనేటీగల పెంపకం, తేనే తయారీ ప్రక్రియ గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి చిన్నతరహా పరిశ్రమలను మరింత ప్రోత్సహించి రైతులకు అదనపు ఆదాయ వనరులను అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు.



# ఈనెల ఏడు లోపు బిసి కార్పొరేషన్ దరఖాస్తూలకు అవకాశం



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందెందుకు ఈనెల ఏడు లోపు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని యువతకు స్వయం ఉపాధి కల్పనకు ఆయా కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కలిపిం చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. అందులో భాగంగా 2024-25ఆర్థిక సంవత్సరా నికి గాను బిసి కార్పొరేషన్ ద్వారా వెనకబడిన బిసి, ఈబిసి, వెనకబడిన కాపుల నుండి దరఖాస్తులు ఆహ్వానించింది, దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల ఏడు లోపు ఆన్లైన్‌లో అప్లో డ్ చేసి, ఆన్లైన్ కాపీలను స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు సమర్పించావల్సిందింగా మండల ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు.

# క్యాన్సర్ నివారణపై అవగాహన

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ నివారణపై వైదులు అవగాహన కల్పించినట్లు డాక్టర్ కల్పన పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ మాట్లాడుతూ, క్యాన్సర్ నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు, రోగులకు తెలియజేశారు. రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్లు ఆది నాగేష్, హరిక, ఇర్ఫాన్, వెంకటేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులకు సన్మానం



భూమా దంపతులకు సన్మానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** శ్రీలక్ష్మి నరసింహ స్వామిపారువేటఉత్సవాల సందర్భంగా అట్లా శ్రీదేవి కుమారుడు అట్లా హర్ష వర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే భూమా అఖిలప్రి య, భార్గవ్ రామ్ దంపతులను సన్మా నించారు. పట్టణంలోని పాతూరు వీధి కి చెందిన అట్లా శ్రీదేవి కుమారుడు అట్లా హర్షవర్ధన్ రెడ్డి ఆహ్వానం మేర కు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ భార్గవ్ రామ్ దంపతులు విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని అట్లా హర్షవర్ధన్ రెడ్డి కుటుంబసభ్యులు సన్మానించారు.

# కృష్ణగిరిలో శ్రీ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవాలు

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణగిగి గ్రామంలో ఈ నెల 16 నుండి 18 వరకు శ్రీ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆగ్రామ పెద్దలు తెలిపారు. ఈ నెల 16న గంధం ,17న ఉరుసు,18న కిస్తీ కార్యక్రమాలు జరుగనున్నట్లు వారు తెలపారు. ఈ నెల 16న గురుమందిరం నుండి జలాలి ఫకీర్‌లతో వైభవంగా గంధం కార్యక్రమం,అలాగే రాత్రి ఖవాలి కార్యక్రమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

# 8 మందికి సీనియర్ సహాయకులుగా పదోన్నతి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా ప్రజా పరిషత్తు పరిధిలో ఖాళీగా ఉన్న సీనియర్ సహాయకుల పోస్టులకు అర్హత మరియు వారి అభీష్టము మేరకు సీనియర్ సహా యకులుగా పదోన్నతి కల్పించినట్లు జడ్పీ సీఈఓ జి. నాసర రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా జడ్పీ సీఈఓ, జడ్పీ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదోన్నతి పొందిన సీనియర్ సహాయకులందరూ వారికి కేటాయించిన కార్యాలయాల్లో బాధ్యతగా విధులు నిర్వర్తించి జిల్లా ప్రజా పరిషత్తునకు మంచి పేరు తీసురావాలని కాంక్షిస్తూ అందరికీ అభినందనలు తెలిపారు.

**సీనియర్ సహాయకులుగా పదోన్నతి పొందిన వారు :** వై.రవి కాంత రెడ్డి, మండల ప్రజా పరిషత్తు, తుగ్గలి,డి.భారతీ, పిఆర్ఐ డివిజన్, నంద్యాల,పి . కిరణ్ ప్రసాద్ శర్మ, పిఐయు, కర్నూల్ డివిజన్,బి.నాగరాజ కుమారి, పిఆర్ ఐ, ఆదోని డివిజన్,వి. రాజ్య లక్ష్మి, పిఐయు సబ్-డివిజన్, ఆత్మకూర్,ఎం.శ్యామల, మండల ప్రజా పరిషత్తు, గోనెగండ్ల,బి .జ్యోతి ప్రభ పిఐయు, కర్నూల్ డివిజన్,వి. శ్రీధర్, పిఐయు, ఆదోని సబ్-డివిజన్

# ఘనంగా భద్రావతి బావ నారాయణస్వామి కళ్యాణోత్సవం



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డలోనిశ్రీ భద్రావతి, భావనారాయణ స్వామి కళ్యా ణోత్సవం రథసప్తమి సందర్భంగా ఘనం గా జరిగింది. భద్రావతి, భావనారాయణ స్వామిలను ప్రత్యే కంగా అలంకరించి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా కళ్యాణ మండ పం వద్దకు తీసుకొని వెళ్లి అక్కడ ఆసీను లను చేసి కల్యాణోత్సవం అత్యంత రమణీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుందితో రైతులకు ఎన్నో ప్రయోజనాలు



**పాములపాడు,మేజర్‌న్యూస్:** పాములపాడు మండల పరిధిలోని మిట్ట కందల మద్దూ రు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పని ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏవో పనిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఒకే విధమైన మం దులు పిచ్చుకారి చేయకుండా మార్చి మార్చి మందులను పిచికారి చేయాలని రైతులకు సూచించారు పంట దిగుబడులకు పంట మార్పిడి చేయాలన్నారు సంవత్సరంలో ఒకసారి మినుము పంట వేసిన రైతులకు అధిక దిగుబడులు వస్తున్నాయన్నారు రైతులు ప్ర కృతి వ్యవసాయంపై దృష్టి సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ దుర్గా చరణ్ షబ్బీర్ భాష మునిషెర్ ప్రియాంక పూజిత రైతులు పాల్గొన్నారు.

# వీడియోగ్రాఫర్ సురేంద్ర మృతి బాధాకరం

**- పలువురు నివాళులు**



సురేంద్ర(ఫైల్)

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిజంనే వృత్తిగా ఎంచుకుని జీవనం కొనసాగిస్తున్న సురేంద్ర అలియాస్ చిన్నా (30)మృతిచెందడం బాధాకర మని ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. ప్రముఖ చానల్‌లో కెమెరామెన్‌గా పనిచేస్తున్న సురేంద్ర మంగళవారం హార్ట్ ఎటాక్‌తో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాజకీయ నాయకులు,మీడియా సిబ్బంది,పోలీసులు దిన్నెదేవరపాడు లో ఉన్న అతని ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ సురేంద్ర మృతి కుటుంబానికి తీరని లోటు అని ఆయనను అన్ని విధా లఆదుకునేందుకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. సురేంద్ర మృతదేహాన్ని సందర్శించినవారిలో మాజీ ఎమ్మెల్యేలు ఎస్వి మోహన్‌రెడ్డి,పరిగెల మురళీ, మూడవ పట్టణ సిఐ పి శేషయ్య,తాలుక సిఐ శ్రీధర్,నక్కలమిట్ట శ్రీనివాసులు,పలువురు ప్రజా సంఘాలనాయకులు,మీడియా సంఘాలనాయకులు,అభిమానులుపాల్గొని నివాళులర్పించారు.

# మురుగు నీరు నిల్వ అడ్డుకట్ట పై ఇరువురి మధ్య వైరం..?

**అధికారులు ఇద్దరికి సర్ది చెప్పిన ఫలితం శూన్యం..**
**న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన బాధితులు..**
**పట్టించుకోని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో ఇంటి ముందున్న డ్రైనేజీలో మురుగు నీరు ప్రవాహం అవుతున్న నీటిని మరొక వ్యక్తి కాల్వకు అడ్డ వేయ డం తోమురుగు నీరు నిల్వ ఉండి తమ ఇంటి చుట్టూ ప్రక్కల వారి కి దుర్వాసన వెదజల్లుతోందని అడ్డుకట్టు తొలగించమని చెప్పిన మరొక వ్యక్తి రాజకీయం చేస్తున్నాడని అదే గ్రామానికి చెందిన బోయ రంగన్న అనే వ్యక్తి మంగళవారం విలేకరుల ముందు ఆవే దన వ్యక్తం చేశాడు. మురికి కాలువలో అడ్డుకట్ట వేయడంతో తమ ఇంటి ముందు మురుగు నీరు నిల్వ ఉండటమే కాకుండా తమకు దుర్వాసన వెదజల్లుతోందని పెద్దకడుబూరు మండల పరిధిలోని నాగలాపురం గ్రామానికి చెందిన బోయ రంగన్న మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆలాగే మురుగు నీరు తొలగించాలని బోయ ఈరన్న. బోయ నాగేంద్రయ్యలకు ఎంపిడిఓ.గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి. రెవెన్యూ అధికారులు. పోలీసులు కూడా మురుగు కాల్వలో వేసిన అడ్డుకట్టు తొలగించ మని వారిద్దరికి సర్ది చెప్పినా ఈరన్న నాగేంద్ర య్య పట్టించుకోవడం లేదన్నారు.. అలాగునే తన ఇంటి ముందు ఉన్న డ్రైనేజీ వల్ల దుర్వాసన వెద జల్లుతోందని దీంతో తాము అనారోగ్యానికి గురవుతున్నట్లు వారు తెలిపారు. అలాగే మురుగు నీరు నిల్వ విషయం పై ఇరువర్గాల మధ్య పంచాయతీ చేసి రెండు నెలలు కావస్తున్నాఆ ఇద్దరు వ్యక్తులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో ఇరివురి మధ్య సామాన్య ప్రజ లు నలిగి పోతున్నామని , బోయరంగన్న మాత్రం తనకు న్యాయం చేయాలంటూ పెద్దకడుబూరు పోలీసులను ఆశ్రయించిడం జరిగిం దని బాధితుడు తెలిపారు. ఇప్పటికైనా. రెవెన్యూ. గ్రామ సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి. పోలీసు యంత్రాంగం జోక్యం చేసుకుని మురుగు కాలువలో నీరు ప్రవాహం కాకుండా అడ్డ కట్ట వేసిన వ్యక్తులు ఈరన్న. నాగేంద్రయ్య లపై చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# విద్యార్థులకు అనుకూలంగా పాఠశాలల పునర్‌వ్యవస్థీకరణ ఉండాలి




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** జీఓ నెం.117 ఉపసంహరణకై జనవరి 9న విడుదల చేసిన ప్రిపరేటరీ గైడ్ లైన్స్ కు లోబడి మాత్రమే విద్యార్థులకు అనుకూలంగా పాఠ శాలల పునర్ వ్యవస్థీకరణ ఉండాలని ఎస్టీ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోర్ల సుధాకర్ అన్నారు.మంగళవారం స్థానిక ఎస్టీటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ పాఠశాలల పున ర్ వ్యవస్థీకరణ కారణంగా ఏ విద్యార్థి నష్ట పోకుండా అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో ఉండి అందుబాటులో భవనాలు ఇతర మౌలిక వసతులు వృధా కాకుండా వాటిని పూర్తిస్థాయిలో వినియోగించే విధం గా నిర్వహించాలని అన్నారు. ఎస్ ఎమ్ సి తీర్మానం జరిపి ప్రతి గ్రామపంచాయతీలో తప్పకుండా ఒక మోడల్ ప్రాథమిక పాఠ శాల ఉండేటట్లు మండల విద్యాధికారులు చొరవ చూపాలని అన్నారు. సర్ ప్లస్ గా ఉంటున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల ను ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానో పాధ్యాయులుగా నియమించాలన్నారు. వేల సంఖ్యలో ఉపాధ్యాయులు మిగులుగా ఉండటం వలన ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉన్నత పాఠశాల లో ఆంగ్లమాధ్యమంతో పాటు సమాంతరం గా తెలుగు మాధ్యమాన్ని అమలు చేసి మిగులు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు నాగరాజు,ఉపాధ్యక్షులు రాము, కార్యదర్శి రవీంద్ర బాబు పాల్గొన్నారు.

# ఆహ్లాదాన్ని కల్పించే విధంగా పార్కుల అభివృద్ధి



పార్కును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు ప్రజలకు ఆహ్లాదాన్ని కల్పించే విధంగా పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక మాచాని సోమప్ప (పెద్దపార్క్ )ను ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే సోమ ప్ప సర్కిల్, శివ సర్కిల్ ప్రధాన రహదారుల్లో వాకింగ్ ట్రాక్లను ఏర్పాటుకుపరిశీలించారు. పార్క్ అభివృద్ధికి, కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు ఏర్పాటు గురించి మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ఉన్న పార్కులను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా తయారు చేస్తామని తెలిపారు. అలాగే పట్టణంలోని మరో రెండు పార్కులను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పారు. పార్కులో కావాల్సిన సౌకర్యాలు ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఉదయం పూట ప్రజలు వచ్చే వాకింగ్ కు, వ్యాయామం కు కావలసిన పరికరాల గురించి చర్చించినట్లు తెలిపారు. అలాగే ప్రధాన రహదారుల్లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, టీడీపినాయకులు పాల్గొన్నారు.

# గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన జిల్లా వైసీపీ అధ్యక్షులు

**- కార్యకర్తలకు అండగా ఉంటాం**
**- కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్వీమోహన్ రెడ్డి**
**-కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్**



గాయపడిన కార్యకర్తలను పరామర్శిస్తున్న వైసీపీ నాయకులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** వైసీపీజిల్లా అధ్యక్షులు ఎస్వి. మోహన్ రెడ్డి కోడుమూరు నియోజక వర్గ వైసీపీ ఇంచార్జి ఆదిమూలపు సతీష్ తో కలసి కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సి. బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలను సోమ వారం పరామర్శించారు. సదురు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన వైయస్ఆర్సీపీ కార్యకర్తలను కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పరామ ర్శించిన కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ వైద్యులతో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి కార్య కర్తలు ఎవరు భయపడాల్సి న అవసరం లేదు మేము అండగా ఉంటామని భరోసా అందిం చారు. టిడిపి నాయకులు వైసిపి నాయకులపై చేస్తున్న దాడుల గురించి ఈ సంఘటనకు సంబంధించిన విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి కార్యకర్తలకు అండగా ఉంటా మని వారు భరోసా అందిం చారు. వారితోపాటు సి బెలగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గోనెగండ్లలో
# రథసప్తమి వేడుకలు

**-శివాస్వాముల ప్రత్యేక పూజలు**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్ర మైనగోనెగండ్లలోని వైష్ణవ దేవాలయాలు, అమ్మవారి దేవాలయాలు, శివాలయాల్లో మంగళవారం రథసప్తమి పర్వదినం ను పురష్కరించుకొని అర్చకులు, శివస్వామ లు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఉదయమే ఆయా దేవా లయాల అర్చ కులు సూర్యనమాస్కారం చేయించారు. అలాగే శివాస్వాములు రథసప్తమి వేడుక లను ఘనంగానిర్వహించారు. శివాలయా ల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సూర్యనమాస్కారం చేశారు. ఆరోగ్యప్రధాత, ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆధిత్య పఠనాన్ని పఠించారు. అనంతరం సాయంత్రం శివాలయాల్లో వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ఆర్‌జేసీ

- శ్రీశైలంలో స్లాట్ ప్రకారం వీఐపీ దర్శనాలు
- శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు అందుబాటులో 35 లక్షల లడ్డూలు
- మహానంది క్షేత్రంలో అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్‌జేసీ


ఆలయంలో, ప్రసాదాల కౌంటర్‌లో పరిశీలిస్తున్న ఆర్‌జేసీ చంద్రశేఖర ఆజాద్

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో పలు చోట్ల అపరిశుభ్రంగా ఉండటంపై దేవాదాయ శాఖ ఆర్‌జేసీ చంద్రశేఖర ఆజాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మహానంది పుణ్యక్షేత్రంలో మహా శివరాత్రి ఏర్పాట్లును పరిశీలించారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు చేశారు. క్యూలైన్ల ఏర్పాటుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. పంచలింగాల మంటపం వద్ద అపరిశుభ్రంగా ఉండటాన్ని, ఆలయ గోపురాల వద్ద, పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉండటాన్ని, అన్న ప్రసాద వితరణ సత్రంలో భక్తులకు వసతులు సరిగ్గా లేకపోవడం, అపరిశుభ్రతపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర పరిసర ప్రాంతాలలో మహా శివరాత్రి ఏర్పాట్లు సంతృప్తికరంగానే ఉన్నాయి కానీ కొన్ని లోపాలను గుర్తించి పలు సూచలనలు చేశా మని అన్నారు. శ్రీశైల క్షేత్రానికి ఉత్సవాల అధికారిగా వ్యవహరిస్తున్నామని, భక్తులకు వేగవంతంగా స్వామివార్ల దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడికి ఆహ్లాద వాతావరణంలో స్వామివార్ల దర్శనం కల్పిస్తూ ప్రసాద వితరణ కోసం 35 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచి దాదాపు 35 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వీఐపీలకు బ్రేక్ దర్శనాలు మాత్రమే కల్పిస్తున్నామని అన్నారు. ఎవరైనా ఆ సమయంలోనే వీఐపీలు దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. పలు రాష్ట్రాల నుంచి కాలినడకన వచ్చే భక్తుల కోసం అటవీ శాఖ అధికారులతో చర్చించామని, ఏర్పాట్లు పరిశీలించామని, మార్గం వెంట కొన్ని చోట్ల బోర్లు వేశామని, తాగునీటిని పుష్కలంగా అందిస్తామని అన్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేయడ మే లక్ష్యంగా పరిశీలనలు చేస్తున్నామని అన్నారు. అనంతరం మహానంది స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్.డి.బి కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తాం – మంత్రి బి.సి



**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఎన్.డి.వి కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరి స్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హామి ఇచ్చారు. మంగళవారంనాడు వెళగపూడి సచివాలయంలోని ఆర్.అండ్.బి శాఖ కార్యాలయంలో ఎన్.డి.బి రోడ్ల పనులను జరుగుతున్న తీరును మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ నేపథ్యంలో ఎన్.డి.బి కాంట్రాక్టర్లు క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతీపత్రం అందించారు. ఇందుకు స్పందించిన మంత్రి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# రీ సర్వేపై పెద్దహ్యాటను సందర్శించిన సబ్ కలెక్టర్



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** రీ సర్వేపై మండల పరధిలోని చిన్నహ్యాట గ్రామ పంచాయితీ పరధిలోని మజరా గ్రామమైన పెద్దహ్యాట గ్రామాన్ని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మంగళవారం సందర్శించారు.చేపట్టిన రీ సర్వే వివరాలను తెలుసుకుని పౌండేషన్‌ను సంబంధిన గుర్తించిన హద్దును పరిశీ లించారు.అనంతరం తహాశీల్దార్ కార్యలయాన్ని తనిఖీ చేశారు.కార్యలయ సిబ్బంది పనితీరు రైతుల,లబ్దిదారులకు పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదానని అడిగి తెలుసుకున్నారు. ఎవరిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా త్వరగతిగా పనులు చేయాలని చెప్పారు. ఇన్‌చార్జ్ తహాశీల్దార్ నీజాముద్దీన్,విఆర్ఓలు,సచివాలయ సర్వేయర్లు పాల్గోన్నారు.

# భార్యను చంపిన కేసులో భర్త అరెస్టు


హత్య చేసిన నింధితుడిని చూపుతున్న డిఎస్పీ

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాతన కొత్తూరు గ్రామంలో సోమవారం షేక్ మాబున్ని(32)ను ఆమె భర్త షేక్ అక్బర్ వలీ చంపడంతో హత్య చేసిన షేక్ అక్బర్ వలిని పత్తికొండ రూరల్ సిఐ పులిశేఖర్,తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తిలు తమ సిబ్బందితో కలిసి మంగళవారం అరెస్టు చేసినట్లు పత్తికొండ డిఎస్పీ వెంకట సుబ్బయ్య తెలిపారు. హత్య చేసిన ముద్దాయి షేక్ అక్బర్ వలిని మీడియా ముందుకు తీసుకొచ్చి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ రాతన కొత్తూరు గ్రామానికి చెందిన షేక్ మాబున్నిను చెన్నంపల్లి గ్రామానికి చెందిన అక్బర్‌వలితో వివాహం జరిగిందని,అయితే కొంతకాలం తర్వాత షేక్ మాబున్ని భర్తను వదిలేసి తమ తల్లిదండ్రుల వద్ద రాతన కొత్తూరు గ్రామంలో నివాసం ఉందన్నారు. అయితే సోమవారం ఉదయం 9గంటలకు గ్రామంలోని తమ తల్లిదండ్రుల పొలంలో షేక్ మాబున్ని వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండగా ఆమె భర్త షేక్ అక్బర్ వలి అక్కడికి వెళ్లి ఆమెను పిడుబాకుతో పొడిచి చంపినట్లు తెలిపారు. హత్య చేసిన నింధితుడు షేక్ అక్బర్‌ను పోలీసులు చాకచక్యంగా గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో జిల్లా ఎస్పీ వీరందరిని అభినందించినట్లు తెలిపారు.

# వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటాం



**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి కార్యకర్తలకు అండగా ఉంటామని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్‌లు అన్నారు. కోడుమూరు నియోజ కవర్గంలోని సి బెళగల్ మండల పరిధిలో బ్రాహ్మణదొడ్డి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులపై రాళ్లు,కొడవళ్లతో దాడి చేశారు. గాయపడిన వైసిపి నాయకులను కర్నూలు ప్రభుత్వ ఆసుప్రతిలో ఎస్‌వి మోహన్‌రెడ్డి,ఆదిమూలపు సతీష్‌లు పరామర్శించారు. ఆసుప్రతిలో ఉన్న వైద్యులకు మంచి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. వారితో పాటు సి బెళగల్ మండల కన్వినర్ సోమశేఖర్‌రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయం కోసం

- జిల్లాను దాటిని దివంగత మాజీ సైనిక కుటుంబం
- కర్నూలు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఫిర్యాదు
- కార్గిల్ యోధుడు దౌలత్‌ఖాన్ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి


విజిలెన్స్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన దౌలత్‌ఖాన్ కుటుంబం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపాలిటిలో ఇంటి పన్ను మినహాయింపు కోసం కార్యాలయం చుట్టు తిరిగి అదే ప్రాంగణంలో అశువులు బాసిన మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ కుటుంబ సభ్యులు న్యాయం కోసం నంద్యాల జిల్లాను దాటారు. నంద్యాల మున్సిపాలిటి నిర్లక్ష్యానికి కార్గిల్ యోధుడు మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ప్రభుత్వాలు సైనికులకు మాజీ సైనికులకు ఇంటి పన్ను మినహాయింపును ఇస్తుంది. ఇందు కోసం దౌలత్‌ఖాన్ సుమారు 7 నెలల పాటు నంద్యాల మున్సిపల్ కార్యాలయం చుట్టు తిరుగుతూ రెవెన్యూ విభాగం ఎదుట గుండెపోటుతో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. దౌలత్‌ఖాన్ మృతి జిల్లా కేంద్రంలో పెద్ద దుమారాన్ని రేపింది. ఇంటి పన్ను మినహాయింపులో కమిషనర్ నిరంజన్‌రెడ్డి రెవెన్యూ విభాగంలోని యుగంధర్, జిలానిలే దౌలత్ ఖాన్ మృతికి కారణమంటూ దౌలత్‌ఖాన్ కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగానే దౌలత్‌ఖాన్ భార్య, కుమార్తె కర్నూలులోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌కు సైతం ఫిర్యాదును పోస్టు ద్వారా పంపారు. దౌలత్‌ఖాన్ మృతికి కారణమైన మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. దేశానికి సేవ చేసిన సైనిక కుటుంబానికి న్యాయం జరుగకపోవడాన్ని నిలదీస్తున్నారు. ఒక సైనిక కుటుంబానికే ఇలా జరిగితే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉలిందకొండ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**కల్లూరు,మేజర్ న్యూస్ :** ఉలిందకొండ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అలాగే సైబర్ క్రైం నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్ఐ ధనుంజయ,సిబ్బందికి సూచించారు.

# సామాజిక సేవా కార్యక్రమంలో అశోక ఇంజనీరింగ్ విద్యార్థినీలు

**కల్లూరు,మేజర్ న్యూస్ :** అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ టీం ఆద్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం ఉలిందకొండ జడ్‌పి హైస్కూల్‌లో సుమారు 200మంది విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అబ్దుల్ రజాక్,వలిబాబు,జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం లీలావతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు ఆపదలో ఉన్నప్పుడు తమను తాము ఎలా రక్షించుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,అశోకా ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

